

\- వరీనియా

పొద్దు కనబడదు. ఇల్లు కురవదు.
ఆకాశం మబ్బుల్తో నిండింది. సముద్రంలో అల్పపీడనం యేర్పడింది. చలిగాలికి శరీరాలు కొంకర్లు పోతున్నాయి. సూది మొనల్లా– అపుడో చినుకూ, ఇపుడో చినుకూ రాల్తోంది.

పొలాల్లో నక్కలు నోళ్లు సాగదీసి చలిగాలిని దూషిస్తున్నాయి. ఊరిలో కుక్కలు– పెంట కుప్పలను కాళ్లతో దువ్వుతూ, కుయ్యో కుయ్యోమని అరుస్తున్నాయి సన్నగా.


ఊరికి కూతవేటు దూరంలో గల పట్నంలో స్కూళ్ళూ, కాన్వెంట్లూ గేట్లు మూసేసి పిల్లలను ఇళ్ళకు పంపేసాయి. సినిమా హాల్లు కాలేజీ కుర్రవాళ్ళతోనూ, నిరుద్యోగుల్తోనూ రంగుల హరివిల్లులా వున్నాయి. పాత బస్టాండ్‌లో బస్‌లకు బదులు పందులు తిరుగాడుతున్నాయి.

మెరుపు మెరిసి, పిడుగుపాటు శబ్దం వినిపించింది. "అర్జునా, ఫల్గుణా కిరీటీ, పార్థా..." ఎవరో అర్జునుని నామధేయాలన్నింటినీ వల్లించేరు. ఆ మెరుపు– ఆ ఊరి తోట మీదుగా మెరిసింది!

ఆ తోటకి కిలోమీటరు దూరాన "బాలికల వసతి గృహం" వుంది. ఆ వసతి గృహానికి రెండు కిలోమీటర్ల దూరాన, అయిదో నెంబర్ జాతీయ రహదారికి కూతవేటు దూరంలో పట్నం వుంది.

మళ్ళీ మెరుపు మెరిసింది. ఈసారి పిడుగుపాటు తోటలోనే అన్నట్లుగా... భయంకరంగా ధ్వని విన్పించింది. చిరుజల్లుకూ, మబ్బు కమ్మిన చీకటికీ అయిదో నెంబర్ జాతీయ రహదారి మీద– యెదురు యెదురుగా వచ్చిన రెండు లారీలు గుద్దుకున్నాయి. ప్రమాదానికి గురయిన లారీల డ్రైవర్ల చావు కేకలు– పిడుగుపాటు ధ్వనిలో మునిగిపోయాయి.

ఎముకలు నుజ్జు నుజ్జయినాయి. పెదిమలూ, బుగ్గలూ... పెనుగాట్లకు గాయాలయినాయి. ఒంటిమీది లంగా, జాకెట్ పీలికలైనాయి. గుండెలని రాక్షస హస్తాలు నొక్కి, నొక్కి నలిపివేశాయి. తొడల మధ్యలోకి పెను



సర్పాలు దూసుకుపోయే బాధకు... "ఆ ఆ అమ్మో్మో...!" శక్తినంతా కూడదీసి కేకవేసింది. ఆ తర్వాత స్పృహ తప్పి పడిపోయింది సరస్వతి.

విషాన్ని గక్కిన సర్పాలు... పడగలు ముడుచుకు సర సరా, జర జరా

క్వారెక్కి పరారయ్యాయి.

తోటలోంచి గాలి బొయ్యి మని యేడుస్తూ సరస్వతి ఆర్తనాదాన్ని హాస్టల్ దాకా మోసుకొచ్చింది.

వరండాలో దించేరు.... సరస్వతిని మోసుకొచ్చి! ఓ అమ్మాయి- సరస్వతి మొహమ్మీద నీళ్ళు చల్లింది. మరో అమ్మాయి, విసనకర్రతో... సరస్వతికి విసరసాగింది. అందరూ, ఆందోళనగా సరస్వతి చుట్టూ మూగేరు. క్షతగాత్ర యైన లేడిలా పడి వుంది సరస్వతి. చుట్టూ నిల్చిన అశోకా చెట్లతో ఆ 'బాలి కల వసతి గృహం' 'అశోక వనం'లా వుంది.

*****

ఊరు నిశ్శబ్దంగా వుంది. గుడిసె చీకటిగా వుంది. అప్పుడే బుడ్డి దీపం ఆర్పేసింది వరాలు. అందుకోసమే ఆత్రంగా చూస్తున్న ఆశిరయ్య - చీకటిలోనే చేతులు చాచాడు వరాలు కోసం వరాలు, అశిరయ్యకు దగ్గరగా జరిగి-

"శేమలమ్మగోరు... మన అమ్మిని బడిలెయ్యిమంటంది" అంది.

అశిరయ్య ఆ మాట విన్పించుకోలేదు. వరాలుని దగ్గరకు లాక్కునే ఆత్రంలోనే వున్నాడు. వరాలు కాస్త విసుగుతో-

"...యినబడలేదేటి?" అని మొగుడి మూతి మీద పొడిచింది. అశిరయ్య అప్పుడూ బదులు పలకలేదు. వరాలు- మళ్ళీ అడగలేదు. ఇద్దరూ శరీరాల్తో మాట్లాడుకున్నారు. కొంత సేపయ్యాక వరాలు లేచి చీర కుచ్చిళ్ళు సర్దుకోసాగింది. అశిరయ్య బనీను జేబులోంచి బీడీ, అగ్గిపెట్టె తీసి బీడి అంటించి దమ్ము లాగి-

"... బడిలెయ్యిగాన సరా? బట్టలుండొద్దా? పుస్తకాలుండొద్దా? సదువంతేటి... సవకనుకున్నావేటి?" అన్నాడు.

వరాలు, మౌనంగా గడప దిగి వీథిలో చీకటి మూలకు వెళ్ళి; అటునుండొచ్చి, కాళ్ళు దులుపుకుంటూ-

"... బట్టలూ, పుస్తకాల కర్సూ... గవరమెంటే పెడతాదట పేదోళ పిల్లలకి...!" అని జవాబిచ్చింది.

"... టీచరమ్మ యింటేల నువ్వు పనిమనిసిగ సేరడం, యెంత నష్టమో యిపుడు తెలుస్తంది" అన్నాడు అశిరయ్య.

"యేవీ? యేటి నీ ముల్లిరిగిపోనాది?" తగవుకి దిగింది వరాలు.

".. మరింకేటి? ఈ పొద్దు కూతురి సదువన్నావు. రేపు కొడుకు పుడితే- ఆడికీ సదువంటావు. ఇంకా పిచ్చి ముదిరితే- నువ్వూ రాత్రి బడికి రడీ అయి పోయినట్టుగున్నావు..." జవాబిచ్చేడు హాస్యంగా అశిరయ్య.

"సాల్లే సంబడం. యిథం చెడీ, యీటీవోడ్ని మనువాడితే సచ్చిందాక చాపల మోతేనట! అలగుంది నా బతుకు. నీతోటి సమంగా కూలీ నాలీకి తిరిగేసరికే సరి; యింక నా మొగానికి సదువొకటే తక్కువ!" అని దెప్పి పొడిచింది వరాలు.

"... అయ్యవోర్ని కనుక్కోయే... మంచి మూర్తం యెపుడో..." అన్నాడు అశిరయ్య ఆవలింతలు తీస్తూ.

"రేపే మంచి మూర్తమట. శేమలమ్మ సెప్పింది..."

"...లేడికి లెగిసిందే యేళ లాగుందే... నీతోటి" నిద్రలోకి వెళిపోయేడు అశిరయ్య. గడపలో ఆ మూల పడుకున్న కూతురు సరస్వతిని తీసుకుని తన పక్కనే పడుకోబెట్టి ముద్దాడింది వరాలు.

గుండెలు బాదుకుంటూ వచ్చింది వరాలు.

"...కూతురా, కూతురా! నా సదువుల తల్లీ, సరస్వతీ! నిన్ను ముట్టుకున్న ముష్టి గండల మీద మూదు పిడుగులు పడాలే తల్లో... తల్లే. నిన్ను దుష్టుల పాల బెట్టేసినానే. అమ్మా... సరస్వతీ, పలుకమ్మా పలుకు! కళ్లిప్పి సూడమ్మా... సూడు" అని స్పృహ కోల్పోయిన సరస్వతిని కుదుపుతూ యేడుస్తోంది వరాలు. అశిరయ్య అచేతనుడై మౌనంగా రోదిస్తున్నాడు.

డాక్టర్ కోసం చూసింది వరాలు. ఆసుపత్రిలో యెటు చూసినా రోగులూ, వారి బంధుమిత్రులూ తప్ప, డాక్టరొకడూ కన్పించలేదు. గానీ పత్రికల వాళ్లు మాత్రం వదలడం లేదు. అఘాయిత్యం గురించే అడుగుతారు. సరస్వతిని ఫోటో తీస్తామంటారు. ఎవరి మీద అనుమానం అని అడుగుతారు.

"అఘాయిత్యం జరిగినపుడు.. యెవరేనా వున్నారా?"


"ఆ దేవుడున్నాడు..."

"మీ అమ్మాయికి- వాళ్లు యింతకు ముందు తెలుసా?"

"... పాముల్తోటి సుట్టరికాల్లేవు బాబూ..."

"వాళ్ళు- యెవరో పెద్దమనిషికి చెందిన మనుషులట గదా?" అఘాయిత్యం చేసిన వ్యక్తులకు గల రాజకీయ అండ గురించి అడిగారు విలేఖర్లు. అది యే మేరకు అర్థమైందోగానీ వరాలు-

"... యిది రాములోరి అయోధ్య (అయోధ్య) కాదు. రావనాసురిడి లంక!" అని జవాబిచ్చింది.



# థాంక్యూ మిస్టర్ పిళ్ళై!



చస్తే చచ్చేవు గానీ మా బాగా చచ్చేవు
అశోకో, గొడ్డళ్ళ రామారావో కాదుగా నీ పేరు
అందుకే నీ చావు నాలుక్కాళ్ళ పశువుకి చిన్న-షాక్ అయింది
అబ్బే అది తోకతో దులిపేసుకుంటుందనుకో
గురూ...
నువ్వు బ్రతకడం అనేది నీ ఆరాటం మాత్రమే
ఏం చెయ్యాలో నిర్ణయించాల్సిన వాళ్ళకు నువ్వో
పరారీలో వున్న క్రిమినల్‌వి మాత్రమే కావడంతో
నీ జీవితేచ్ఛ వాళ్ళకి పరారీ పాచికలా కన్పించింది
నీ కిది మొదటి సారేమోగానీ
మా యమధర్మరాజులుం గారు ఇలాటి వెన్ని చూసుంటారు
సరేగానీ, క్విలన్ ఏంచే సింగపూర్ కార్పొరేటాకాశం లోకి
రాకెట్‌లా నువ్వు దూసుకెళ్ళినప్పుడు ఎంత ఆనందం
పరుగు పందెం వ్యవస్థలో నువ్వు విజయాశ్వానివి
బిస్కెట్ తిరగబడింది- మిత్రమా - విధిబలీయం

రోజు రోజు ప్రజాస్వామ్యాన్ని తల్చుకుని-గాంధీకి దణ్ణం పెట్టి
కుమిలిపోయే వాళ్ళందరికీ నీ చావు ఇంట్రెస్ట్ పుట్టించింది
నీ చావేం సాధించి చచ్చేదేం లేదు గానీ
ఈ దుర్మార్గం కుప్పకూలిందాకా ఇలాటి చావులూ తప్పవనుకో
అయితే 'ఆ' ఇంటి కుక్క ఆ యింటి చుట్టాన్నే కర్చింది
అదీ నే చెప్పదల్చింది అంతే.... మిత్రమా
మహాప్రస్థానాంతరం బిస్కెట్టూ వుండదు, కేకూ వుండదు
జీడిపప్పు సమాధి తప్ప
అయినా నా తాపత్రయంగానీ... తాగొద్దంటే విన్నావా?

●*అశోక్ - 1985లో కామెర్లు వచ్చి రాజమండ్రి సెంట్రల్‌జైల్ 2-Bబ్లాకులో డాక్టర్ల నిర్లక్ష్యానికి బలై చనిపోయిన రాడికల్ రిమాండ్ ప్రిజనర్ గొడ్డళ్ళ రామారావు: 1991 అక్టోబర్ 14వ తేదీ నాడు రాజమండ్రి సెంట్రల్ జైల్ 5-Bబ్లాకులో తీవ్రమైన జ్వరంతో, డాక్టర్ల నిర్లక్ష్యానికి బలైపోయిన జీవితఖైదీ. ఇతని మరణంపై న్యాయవిచారణ జరిపించాలనే డిమాండ్‌తో 15 వందల మంది ఖైదీలు దాదాపు వారం రోజులు నిరాహారదీక్ష చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదు.*

\- భరద్వాజ

లంకలో ఇటీవలే ఎన్నికలు జరిగేయి. ప్రతిపక్షంలో వున్నవాళ్లు- అధికార పక్షమైనారు. తంతే బూరెల గంపలో పడ్డట్టు... కొందరు పదవుల్లో కొచ్చేరు. ఎలక్షన్ ముందురోజే గానీ - బాబ్జీ- ఆ డేరింగ్ చెయ్యకపోతే- రవణయ్యగోరు గెల్చేవారూ కాదు, మంత్రి పదవిలోకి వచ్చేవారూ కాదు... అంటారు.

"... సరిగ్గా సరుకు నింపేసి, జీపు కదిలించి బైపాస్ రోడ్డు కొచ్చేను. పైలేటు గోడు.. యింఫర్మేసన్ తెచ్చేడు! ఏటి సెయ్యడం? మూడు వేన్ల తోటి పోలీసోళు మాటుగాసినారని సెప్పాడు. ఏటి సెయ్యిడం? జీపులోకి.సు సేను. జీపు నిండా సరుకుంది. సరుకు జూత్తే- సేనా ముక్కెం రేపుటికి! మరటు జూస్తే పోలీసోల మాటు! ఏటి సెయ్యడం! నా గురించి బయ్యం ళేదు, సరుగ్గురుంచే బయ్యం! అయ్యగోరు దీని మీదే ఆధారపడున్నారు. ఇది యీ రేతికి యెవులికందవాల్సిందాల్లకందిపోవాల! అంతే! మరిక ఆలోసించలేదు. ఆపద్బాంధవుడా, అరసివిల్లి సూర్నారాయణమూర్తి... నువ్వే వున్నావ్ దిక్కు- అని మొక్కి మొక్కి,

'యెక్కురా జీపీ పైలేటుగా' అన్నాను. అంతే! ఏక్సిలేటరు మీద కాలు ఎచ్చెర్ల దాకా తియ్యలేదు...." అని ఊపిరి పీల్చుకుందుకు ఆగేడు బాబ్జీ.

అప్పడందుకున్నాడు పైలెట్ గాడు.

"గాలి పటమయిపోయిందనుకోండి జీపి. బైపాసు దాటింతర్వాత లారీలు ఆపి మామూలు దండుకుంతండ్రు పోలీసోలు. ఆళ్ల కల్లల్ల ధూలి యెగరేసి- యెల్లింది మా జీపి. ఆ యెళ్లడం యెళ్లడం, ఎచ్చెర్ల సోంబాబు సాలల ఆగింది. అక్కడ కొంత సరుకు అప్పజెప్పేం. అక్కడ్నుంచి, నాదు తోవంట ఎస్కెంపురం, అట్నించి రోడ్డు దాటి రణస్థలం తిరిగీసి, ఎవుల్దిఆళ్ళకప్పజెప్పి, ఖాలీ జీపు తిరాగొస్తంటే పట్టుకున్నారు బ్రిడ్జికాడ పోలీసోలు" అని ఆగేడు పైలేటుగాడు.

"... సూస్కోమన్నాం. ఏటుంటే గదా భయిపడ్డంకి" అని హాయిగా నవ్వేడు బాబ్జీగాడు.

ఆ విధంగా ఆ మర్నాడి ఎన్నికల రోజుకి, రవణయ్యగారి వర్గం మనుషులకి సారా డబ్బాలూ, కత్తులూ కటార్లూ, బాంబులూ సక్రమంగా చేరవేసిన ఘట్టాన్ని వర్ణించేడు బాబ్జీ.

"నీలాంటి డ్రైవర్లు నియోజకవర్గానికి వొక్కడున్నే... సీట్లన్నీ మనవే అయ్యున్ను..." అని ఆ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షుడు బాబ్జీ లాంటి వాళ్ళు యెక్కువమంది లేనందుకు నొచ్చుకొని, బాబ్జీని మెచ్చుకున్నాడు.

బాబ్జీ లాంటి డ్రైవరుండటం వల్లనే, ప్రజాస్వామ్య ఎన్నికల్లో రవణయ్యగారు గెలిచారుట! మంత్రి అయినారు. ఆ తర్వాత కొన్నాళ్లకి- జరిగిన మండల ఎన్నికల్లో- పైలేట్ గాడు మండలాధ్యక్షుడైనారు. పదవులొద్దన్నాడు బాబ్జీ. మంత్రి గారికి డ్రైవర్‌గా వుండిపోయేడు.

పదవులయితే వద్దన్నాడు గానీ- పది కాసులు కూడబెట్టే మార్గాలు వొద్దనలేదు బాబ్జీ. పట్నంలో బి.సి. కోలనీ కాంట్రాక్టరైనాడు. ఆ కోలనీలోనే రెండు ట్వీన్నులు- ఒకాటి తన పేరునా, మరోటి తన భార్య సీతారత్నం, డాటరాఫ్ రాజయ్య పేరునా లబ్ది పొందేడు. ఆ రెండు ట్వీన్నులే- ధృఢంగా కట్టేడు. మిగిలినవి అసెంబ్లీ కాల పరిమితిని చూస్తాయో, చూడవో...! కాంట్రాక్టులో మిగిలిన సొమ్ముతో గేదెలు కొని, రాజయ్యను కాపలా పెట్టించేడు. గరల్స్ హాస్టల్‌కి- పాలుపోసే కాంట్రాక్టు పొందేడు. గరికదుచ్చులా వొత్తుగా పెరిగిపోసాగాడు బాబ్జీ! గరల్స్ హాస్టల్లో చూసేడు - సరస్వతిని... ఓ రోజు!

*****

"బాబ్జీ గాడిని తోస్సేరట గదా జెయిళ్లో?"

"తోసీక ముద్దించుతారేటి? ఆడు జేసిన పనెలాటిది?"

"ఆడికి తోడు మరోడున్నాడట. ఎక్స్ సర్వీస్‌మేన్ అట?"

"ఆ! ఇద్దరు కొడుకుల్నీ తోస్సేరు..."

"స్టూడెంట్లూ, మహిళా సంఘాలోళ్లూ దిగబట్టి... ఆ కొడుకుల్ని మూసేరు. లేపోతే... యింత గోరమూ బయటికి రాకపోను..."

"ఆ పిల్లకి చదువూ, ఆ తల్లిదండ్రులికి పింఛనూ, ఆ పిల్ల అన్నదమ్ముడికి ఉద్యోగమూ.... యిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది..."

"ఆ హామీలు... జీవోలు రేవులు దాటి రావాల గదా?"

"రాపోతే... వొప్పైకుంటారేటి యీ సంగపోళ్ళు?"

*****

ఎక్కడికక్కడ... యివే చర్చలు, మూడో రోజుకి సరస్వతికి స్పృహ వచ్చింది. అవయవాల బాధ తగ్గింది. మనసులో బాధ ఆరంభమయ్యింది. మెదడులో ఆలోచనలు కదలాడసాగేయి. ఊరిలో హైస్కూల్ చదువయిపోయేక, ఆగిపోమని తల్లీ దండ్రీ

చెప్తే వినకుండా పట్నం కాలేజీలో చేరింది. హాస్టల్ సీటొచ్చింది గనక యిబ్బందుండదని నచ్చ చెప్పింది. తల్లీ దండ్రులకు పేరు వచ్చే విధంగా - చదువులో విజయాలు సాధించాల నుకుంది. ఎన్నెన్ని కలలు... కాలి పోయాయో కదా? చెక్కిళ్ల మీదుగా కన్నీటి ధార....! లశిరయ్య- తుండు గుడ్డతో కూతురి కన్నీటిని తుడిచేడు. వరాలు- గ్లోకోజ్ కలిపి కూతురి నోటికి గ్లాస్ అందిచ్చింది. అప్పడే వచ్చిన డాక్టర్‌గారు- సరస్వతికి నయమైందనీ, డిశ్చార్జీ నోట్ అందిచ్చేరు. బెడ్ ఖాళీ చేయమన్నారు.

*****

మరో వారం రోజుల తర్వాత- ఓ ఉదయం వేళ! సీతారత్నం భుజాల నిండుగా చీర కొంగు కప్పకొని, రమణయ్య గారి దగ్గరకు వచ్చింది. తోడుగా నాలుగేళ్ళ కూతు రుంది. ప్రక్కనే ట్రంకు పెట్టె మోస్తూ తండ్రి రాజయ్య వున్నాడు. వాళ్లను చూసి రవణయ్యగారు-

"... యేవ్రరా? యేవిల గొచ్చేరు?" అనడిగేరు.

## కూతురు కోర్కె!

"మామగారూ! మీ అమ్మాయికి నా నడుము పట్టుకుని కూర్చోవాలనిపిస్తోందట" అన్నాడు పండుగకు వచ్చిన అల్లుడు.

"అర్థమయిందిలే. స్కూటర్ కావాలని కదా... కొనిస్తాలే" అన్నాడు ఆయన నవ్వుతూ.



- దావులూరి

"... యేడ్సి, యేడ్సి నా కూతురు సచ్చిపో ద్దేటో భయిమేస్తంది బాబుగోరూ..." అన్నాడు సీతారత్నం తండ్రి.

"...యేల యేడుపు? ఆ దెస్టోడి కోసమేనా?" అడిగేరు రవణయ్యగారు.

దెస్టోడో, మంచోడో- భర్త గదా అని అంటుందని రవణయ్యగారు సీతా రత్నం వైపు చూసేరు. కానీ, సీతా రత్నం యేమీ అన్లేదు.

"... హాస్టలోళ్లు పాలు కాంట్రాక్టు రద్దు జేస్సారు..." చెప్పాడు సీతారత్నం తండ్రి.

"... చెయ్యిరేటి? పాములికి పాలు పోసి మొక్కుతాం గానీ; పాములేత్తే పాలు -పొయ్యించుకోగలమేటి? నాలో జాలు పోతే మరొక్కాడ యిప్పిస్తాన్లే..." హామీ ఇచ్చారు రవణయ్యగారు.

"పిల్ల భయపడిపోతంది..."

"... యేల భయిం? ఏటయిపోద్ది? ఏటవదు! నీనున్నాన గదా. నాల్రోజు లాగితే, బెయిలు మీద తీసికిరానా? ఆడు లేకపోతే నాకు మాత్రం యెల్లి గలేదేటి? కారు యెక్కాలంతేనే... విసవిసగా వుంది" అని విచారం వ్యక్త పరిచేరు రవణయ్యగారు.

అప్పడు నోరు విప్పింది సీతారత్నం. పైట కొంగుని వ్రేళ్లతో చుట్టుకుంటూ, గుండెల్లో రూపుదిద్దుకున్న ఒక్కో మాటా, స్పష్టంగా పలికింది-

"... అందుకే భయిం గుంది. ఆడు బయటికొచ్చేస్తాడనే భయం. ఆడు లేక పోతేనే- నాకు బాగున్నాది. తగు వుల్లేవు. తన్నుల్లేవు. ప్రాణం సుఖం గుంది.

పెల్లెల్లాటి దాన్ని కాటేసిన యిస పాము ఆడు. ఆడికి జెయిలొక పుట్ట. మీ యిల్లు అంతకంటా పెద్ద పుట్ట. పుట్టలోని పాములకి.... పాలు పోసి మొక్కుతాం గానీ, పక్కలో యేసుకొని తొంగోము. ఇంకా, పాపలక యెనకాల బడితే... యేటి జేస్తాం? నాగ దేవతకో మొక్కు మొక్కి- కొట్టి సంపుతాం.

అడ్ని... , నా యెనకాల పడ ద్దని సెప్పండి. ఏ పుట్టలో వుంచు తారో వుంచుకోండి" అని చెప్పి; కూతుర్ని, తీసుకు నడిచింది సీతా రత్నం. ట్రంకు పెట్టె మోసుకుంటూ రాజయ్య కూతురి వెనక నడక సాగించేడు.

రవణయ్యగారు- ఓ క్షణం నిశ్చేష్టులై వుండిపోయేరు అద్దం మీది పాములా! ఆ తర్వాత యింట్లోకి వెళ్ళటానికి సంశయించేరు. ఇల్లు- పెద్ద పుట్టలా అనిపించింది. సీతారత్నం మాటలే... గింగిర్లు తిరిగేయి!




## ఉబ్బసం వ్యాధికి ప్రత్యేక చికిత్స

దగ్గు, ఆయాసము, ఇస్నోఫీలియా, సోరియాసిస్ మొ. సమస్త చర్మవ్యాధులకు, కీళ్ళనొప్పులకు, సమస్త దీర్ఘవ్యాధులకు, సమస్త చర్మవ్యాధులకు, దాంపత్యసుఖము లేకపోవుట, సంతానము లేకపోవుట, లైంగిక (నరముల) సమస్యలకు, దురభ్యాసమువలన కలిగిన నరముల బలహీనతకు అనువంశిక ఆయుర్వేద చికిత్సా నిపుణులు-"ఆయుర్వేద అలంకార" డా. డి. మార్కండేయులు ఆయుర్వేద భిషక్ & ఆయుర్వేద స్కిన్ స్పెషలిస్ట్. పోస్టుద్వారా కూడా చికిత్స కలదు. సంప్రదించండి: డా. డి. మార్కండేయులు, పార్కు రోడ్డు, గుడివాడ-521 301. ఫోన్: 42522 & 2540.

క్యాంపులు:

ప్రతి నెల 1, 16 తేదీలలో రాజమండ్రి, హోటల్ అశోకాలో, కోటగుమ్మం వద్ద.
ప్రతి నెల 2, 17 తేదీలలో కాకినాడ, వీనస్ ఎ.సి. లాడ్జి, కల్పనా టాకీస్ వద్ద.
ప్రతి నెల 6, 21 తేదీలలో భీమవరం, సత్యకృష్ణ లాడ్జి, జువ్వలపాలెం రోడ్.
ప్రతి నెల 9వ తేదీ ఒంగోలు, హోటల్ పూర్ణిమలో, బస్టాండ్ వద్ద.
ప్రతి నెల 10వ తేదీ నెల్లూరు, హోటల్ చిన్ని ఇంటర్నేషనల్ (ఏ.సి.), శ్రీనివాస థియేటర్ సందు.
ప్రతి నెల 11వ తేదీ ప్రొద్దుటూరు, D.C.S.R. కాంప్లెక్స్ (లాడ్జి)లో, R.T.C. బస్‌స్టాండ్ ఎదురుగా.
ప్రతి నెల 25వ తేదీన ఖమ్మం, హోటల్ కిన్నెర (ఎ.సి.)లో, బస్‌స్టాండ్ వద్ద.
ప్రతి నెల 26వ తేదీన కొత్తగూడెం, హోటల్ లేపాక్షిలో.

* ప్రతి క్యాంపులోనూ ఉ. గం. 10 నుండి రాత్రి గం. 10 వరకు. పై క్యాంపు తేదీలు మినహా మిగిలిన రోజుల్లో డాక్టరుగారు గుడివాడ క్లినిక్‌లో ఉంటారు.